**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 15.03.2026** **సమయం: 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. నాలుగు రాష్ట్రాలతో పాటు, 1 కేంద్రపాలిత ప్రాంతంలో అసెంబ్లీ ఎన్నికల షెడ్యూలును కేంద్ర ఎన్నికల సంఘం ఈ రోజు ప్రకటించింది.
2. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోని నియమాలు, విధానాలు, సంప్రదాయాలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అచంచలమైన నమ్మకం ఉందని - లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు.
3. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) పశ్చిమ ఆసియా ప్రాంతంలో రేపటి నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు జరగాల్సిన 12వ తరగతి పరీక్షలను రద్దు చేసినట్లు ప్రకటించింది.
4. ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్ ప్రాంతాల్లో రేపటి వరకు ఉరుములు–మెరుపులతో కూడిన వడగళ్ల వానలు కురుస్తాయని హెచ్చరిస్తూ వాతావరణ శాఖ - ఆయా ప్రాంతాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

.......................................................................

**REV EC-ASSEMBLY ELECTION**

కేంద్ర ఎన్నికల సంఘం - అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలను ఒకే దశలో నిర్వహించనున్నట్లు ప్రకటించింది. కాగా పశ్చిమ బెంగాల్లో రెండు దశల్లో పోలింగ్ జరుగుతుంది. ఎన్నికల ప్రధాన కమీషనర్ జ్ఞానేష్ కుమార్ - న్యూ ఢిల్లీలో ఎన్నికల షెడ్యూల్

ప్రకటిస్తూ ఈ వివరాలను వెల్లడించారు. అస్సాం, కేరళ, పుదుచ్చేరి లో ఏప్రిల్ 9న పోలింగ్ జరుగుతుంది. తమిళనాడులో ఏప్రిల్ 23న, పశ్చిమ బెంగాల్ లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో పోలింగ్ జరుగుతుంది. మొదటి దశలో 152 అసెంబ్లీ నియోజకవర్గాల్లో, రెండో దశలో 142 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటింగ్ జరుగుతుందని జ్ఞానేష్ కుమార్ తెలియజేశారు.

**జ్ఞానేష్ కుమార్ బైట్ ............**

ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 824 నియోజకవర్గాలకు సంబంధించి 17 కోట్ల మందికి పైగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే అర్హత కలిగి ఉన్నారు.

వాటిలో పశ్చిమ బెంగాల్ లో 6 కోట్లకు పైగా, తమిళనాడులో 5 కోట్లకు పైగా, కేరళలో దాదాపు 3 కోట్ల మంది, అస్సాంలో 2 కోట్లకు పైగా, పుదుచ్చేరిలో 9 లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారు.

అలాగే, మొత్తం 2 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తారని, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల నిర్వహణ కోసం సుమారు 25 లక్షల మంది ఎన్నికల సిబ్బందిని నియమించనున్నట్లు జ్ఞానేష్ కుమార్ తెలిపారు.

ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, మరుగుదొడ్లు, సూచిక బోర్డులు వంటి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా మార్గదర్శకాలు జారీ చేసినట్లు కూడా తెలిపారు. ఎన్నికల ప్రక్రియను మరింత పారదర్శకంగా చేయడానికి ఇటీవల 30 కొత్త చర్యలను ఎన్నికల కమిషన్ ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1,200 మంది ఓటర్లు ఉండేలా ఏర్పాటు చేస్తామని, అలాగే నిరంతర పర్యవేక్షణ కోసం 100 శాతం వెబ్‌కాస్టింగ్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఇలా ఉండగా, పశ్చిమ బెంగాల్ లోని 294 మంది శాసనసభ్యుల పదవీకాలం మే 7న ముగియనుంది. అస్సాంలోని 126 మంది సభ్యుల అసెంబ్లీ పదవీకాలం మే 20న, కేరళలోని 140 మంది సభ్యుల అసెంబ్లీ పదవీకాలం మే 23న ముగియనుంది. తమిళనాడులోని 234

మంది సభ్యుల శాసనసభ పదవీకాలం మే 10న ముగియనుండగా, పుదుచ్చేరిలోని 30 మంది సభ్యుల అసెంబ్లీ పదవీకాలం జూన్ 15న ముగియనుంది.

..........NSD

**PM LETTER-BIRLA**

పార్లమెంట్ ప్రాథమిక స్వభావంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రగాఢమైన విశ్వాసం కలిగి ఉన్నారని, దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలోని నియమాలు, విధానాలు, సంప్రదాయాలపై ఆయనకు అచంచలమైన నమ్మకం ఉందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తనకు రాసిన లేఖకు ప్రతిస్పందనగా ఓం బిర్లా ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజాసేవలో ఉన్నతమైన నైతిక విలువలను తన దీర్ఘకాల ప్రజా జీవితంలో మోదీ ఎల్లప్పుడూ పాటిస్తున్నారని ఆ లేఖలో వ్యక్తమైందని ఆయన చెప్పారు.

ఈ లేఖ - పార్లమెంట్, రాష్ట్ర శాసనసభలు, స్థానిక సంస్థల్లోని ఎన్నికైన ప్రతినిధులకు ప్రేరణగా నిలుస్తుందని, భారత ప్రజాస్వామ్యానికి ఉన్న బలమైన నైతిక పునాదులను మరింత బలోపేతం చేస్తుందని ఓం బిర్లా పేర్కొన్నారు. తన లేఖలో ప్రధాని మోదీ - లోక్‌సభ స్పీకర్‌పై తీసుకువచ్చిన అవిశ్వాస తీర్మానం వీగిపోవడంపై ఎంపీలకు అభినందనలు తెలిపారు. ప్రజాస్వామ్యంలో అభిప్రాయ భేదాలు సహజమని, భిన్న అభిప్రాయాలే ప్రజాస్వామ్యాన్ని చైతన్యవంతంగా ఉంచుతాయని ఆయన పేర్కొన్నారు.  అయితే అసమ్మతి - అసభ్యత మధ్య స్పష్టమైన తేడా ఉందని, రాజకీయ విభేదాలు కొన్ని సందర్భాల్లో పార్లమెంటరీ నియమ నిబంధనల పట్ల గౌరవం తగ్గే పరిస్థితులకు దారితీయడం ఆందోళనకరమని ఆయన అన్నారు. అలాంటి సందర్భాలు సభాధ్యక్షుడి స్థానంలో ఉన్న వ్యక్తిని పరీక్షిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. ఆ పరిస్థితులను ఓం బిర్లా చూపించిన సమతుల్యత, సహనం, నిష్పాక్షికతతో సమర్థంగా నిర్వహించడం ప్రశంసనీయమని ఆయన తెలిపారు.

.......NSD

## REV. CBSE- EXAM CANCEL

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) పశ్చిమ ఆసియా ప్రాంతంలో రేపటి నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు జరగాల్సిన 12వ తరగతి పరీక్షలను రద్దు చేసినట్లు ప్రకటించింది. అదేవిధంగా, ఇంతకు ముందు వాయిదా వేసిన పరీక్షలు కూడా రద్దు అయినట్లేనని బోర్డు తెలిపింది. పశ్చిమ ఆసియా ప్రాంతంలోని 12వ తరగతి విద్యార్థుల ఫలితాల ప్రకటన విధానం గురించి తరువాత ప్రకటిస్తామని కూడా CBSE పేర్కొంది.

..........NSD

## JAISWAL – BRICS

విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న సంఘర్షణపై ఉమ్మడి అభిప్రాయం ఏర్పడేందుకు BRICS సభ్య దేశాలతో - భారత్ - చురుకుగా చర్చలు జరుపుతోందని అంతర్-మంత్రిత్వ శాఖ మీడియా సమావేశంలో తెలియజేశారు. ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో ఉన్న పరిస్థితుల్లో BRICS సభ్య దేశాల్లో కొన్ని- నేరుగా భాగస్వామ్యం కలిగి ఉండటం వల్ల, సభ్య దేశాల మధ్య అభిప్రాయ భేదాలు ఏర్పడి, ఉమ్మడి నిర్ణయానికి రావడం కష్టంగా మారిందని జైస్వాల్ పేర్కొన్నారు. ప్రస్తుతం BRICS అధ్యక్ష దేశంగా ఉన్న భారత్ - షెర్పా చానల్ ద్వారా సభ్య దేశాల మధ్య చర్చలను సులభతరం చేస్తున్నదని ఆయన తెలిపారు.

..........NSD

## IMD WEATHER

ఢిల్లీ, చండీగఢ్, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్ ప్రాంతాల్లో రేపటి వరకు ఉరుములు–మెరుపులతో కూడిన వడగళ్ల వానలు కురుస్తాయని హెచ్చరిస్తూ వాతావరణ శాఖ ఆయా ప్రాంతాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయాలో కొన్ని ప్రాంతాల్లో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం

ఉందని, అదేవిధంగా జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖాండ్ లో గురువారం వరకు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని ఆ శాఖ పేర్కొంది.

కేరళ, మహే, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలో కూడా ఇటువంటి పరిస్థితులే ఏర్పడే అవకాశం ఉందని  వాతావరణ శాఖ తెలిపింది.

..........NSD

**LADAKH - SNOWFALL**

జోజిలా పాస్ వద్ద భారీ హిమపాతం కారణంగా ఆరు రోజుల పాటు మూసివేసిన 1వ నెంబరు జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు తిరిగి ప్రారంభమయ్యాయి. రహదారి పునరుద్ధరించిన తరువాత సోనామార్గ్ నుండి లద్దాఖ్  వైపు వాహనాల రాకపోకలకు అనుమతి ఇచ్చాయి. మంచు తొలగింపు బృందాలు - నిరంతరం పనిచేసి, రహదారిని పునరుద్ధరించనట్టు ఆకాశవాణి ప్రతినిధి తెలియజేశారు.

..........NSD

**SHAH - ASSAM VISIT**

అస్సాం - ఈశాన్య భారతంలో ప్రధాన ఆరోగ్య సేవల కేంద్రంగా మారిందని హోం మంత్రి అమిత్ షా అన్నారు. గువాహటిలో 2 వేల 90 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.  ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి.... ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో- ప్రోటాన్ థెరపీ యంత్రాన్ని ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రంగా - అస్సాం నిలిచిందని- ప్రపంచ స్థాయి క్యాన్సర్ చికిత్స సదుపాయాలను కూడా ఏర్పాటు చేసినట్లు  తెలిపారు.

..........NSD

**TRIPTI DP-I 15.3.2026**

**REV. CBSE- EXAM CANCEL**

The Central Board of Secondary Education (CBSE) has cancelled the Class 12 examinations scheduled to take place from tomorrow till the 10th of next month in the West Asian Region. The board also said that exams which were earlier postponed shall also stand cancelled. It added that the mode of result declaration for Class 12 candidates in the West Asian Region will be notified separately in due course.

**<><>BHANU/ADITYA/1341**

**TRIPTI::JAIRAJ DP-I 15.3.2026**

**LADAKH - SNOWFALL**

In Ladakh, traffic movement has resumed on the Zoji La Pass along the Strategic National Highway 1 after remaining closed for six days due to heavy snowfall. Following the restoration of the road, authorities allowed the movement of vehicles from Sonamarg towards Ladakh. More than 2,000 passengers and around 300 vehicles crossed the pass after the highway was reopened.

Our correspondent reports, snow clearance teams worked continuously to restore the road and ensure safe passage for vehicles. Authorities have advised commuters to follow traffic regulations and check weather and road conditions before undertaking travel through Zoji La Pass.

**ANAYAT ALI/KARGIL/MAIL/1405**

**TRIPTI DP I 13.03.2026**

**JAISWAL - BRICS**

External Affairs Ministry Spokesperson Randhir Jaiswal has said that India is actively engaging with member countries of BRICS to arrive at a common position on the ongoing conflict in West Asia. Mr Jaiswal said this while addressing the Inter-Ministerial media briefing in New Delhi last evening. He noted that some BRICS members are directly involved in the current situation in West Asia, and the differences among member countries have made it difficult for the grouping to forge a consensus. He emphasized that as the current chair of BRICS, India has been facilitating discussions among member countries through the Sherpa channel. He noted that the most recent virtual meeting of BRICS Sherpas was held on 12th March to deliberate on the evolving situation.

**<><><> CB/1353**

**TRIPTI** **DP-I**
**15.03.2026**

**IMD WEATHER**

The IndiaMeteorological Department (IMD) has issued an orange colour warning for thunderstorms accompanied by hailstorms over Delhi, Chandigarh, Haryana, Punjab, Uttar Pradesh, Uttarakhand, Jammu and Kashmir till tomorrow. The weather agency also forecast heavy rainfall likely at isolated places over Arunachal Pradesh, Assam and Meghalaya, till tomorrow. Meanwhile, thunderstorms accompanied by lightning and gusty winds are expected over Jammu and Kashmir, Ladakh, Himachal Pradesh and Uttarakhand untill Thursday. Similar conditions are expected over Kerala, Mahe, Nagaland, Manipur, Mizoram and Tripura. The IMD said, heat Wave conditions are expected over Vidarbha for the day.

**<><>BHANU/ADITYA/1319**

**TRIPTI::JAIRAJ** **DP-I**
**15.3.2026**

**SHAH - ASSAM VISIT**

Union Home Minister Amit Shah has said, Assam has transformed into a major healthcare hub for the Northeastern region over the last 10 years of BJP led government reducing the need for residents to travel to outside the region for treatment. Mr Shah was addressing a large gathering at Guwahati on the occasion of foundation laying and inauguration of various development projects related to health sector. The Home Minister said, Assam is the first state in India to introduce proton therapy machine within the public health care system and has made world class cancer treatment facilities.

Union Home Minister Amit Shah inaugurated and laid foundation stones of various development projects worth over 2090 Crore rupees in Guwahati today. The Home Minister inaugurated the Pragjyotishpur Medical College and Hospital in Guwahati along with Cancer Care Centres of Golaghat and Tinsukia. Mr Shah criticized the Congress party for negligence of health sector of the State during their 15 years of rule. He also criticized the LoP in Lok Sabha Rahul Gandhi and Congress party for their protest at the India AI summit at Delhi.

Mr. Shah also virtually laid foundation stones Super speciality Hospital at Diphu Medical College and Hospital, Super speciality Hospital at Jorhat Medical College and Hospital, Super speciality Hospital at Barpeta Medical College and Hospital, Abhayapuri District Hospital and Swastha Bhawan at Guwahati. The Home Minister will also address BJP youth wing in Guwahati.

**AMINUL HAQUE JWADDER/GUWAHATI/MAIL/1301**

**SWATI** **EP-I**
**15.03.2026**

**REV EC-ASSEMBLY ELECTION**

The Election Commission of India today announced that Assembly elections in Assam, Keralam, Puducherry and Tamil Nadu will be held in a single phase, while polling in West Bengal will take place in two phases. Announcing the poll schedule in New Delhi, Chief Election Commissioner Gyanesh Kumar said voting in Assam, Keralam and Puducherry will be held on 9th of April, while in Tamil Nadu polling will take place on 23rd.

In West Bengal, voting will be conducted in two phases on 23rd and 29th of April. The first phase in the state will cover 152 Assembly constituencies and the second phase will cover 142 constituencies. Counting of votes for all four states and the Union Territory will be held on the 4th of May. Mr Kumar said, with the announcement of the poll schedule, the Model Code of Conduct has come into force with immediate effect in the states and the Union Territory.

**(BYTE- GYANESH KUMAR)**

Mr Kumar said, over 17 crore people are eligible to vote in the elections to five assemblies covering 824 constituencies. This includes over 6 crore voters in West Bengal, more than 5 crore in Tamil Nadu, nearly three crore in Keralam, over two crore in Assam and over nine lakh in Puducherry. He added that around more than two lakh polling stations will be set up and nearly 25 lakh election officials to be deployed across the states and the Union Territory.

**(BYTE- GYANESH KUMAR)**

The Chief Election Commissioner said directions have been issued to ensure Assured Minimum Facilities such as drinking water, toilets and signage at every polling station. He added that the Commission has recently introduced 30 new initiatives to make the election process more transparent. Mr Kumar also said that there will be a maximum of 1,200 electors at each polling station and 100 percent webcasting will be ensured for round-the-clock monitoring.

The term of the 294-member Legislative Assembly of West Bengal ends on 7th of May, the 126-member Assembly of Assam on 20th of May, and the 140-member Assembly of Kerala on 23rd of May. The term of the 234-member Assembly in Tamil Nadu ends on 10th of May, while the 30-member Assembly in Puducherry will complete its term on 15th of June. **<><><>**

**CB/ANAND/PH/BHANU/1747**

**SWATI** **EP-I** **15.03.26**

**PM LETTER-BIRLA**

Lok Sabha Speaker Om Birla today said, Prime Minister Narendra Modi has a deep belief in the fundamental nature of Parliament and has always held an unwavering faith in the rules, procedures, and traditions of country's parliamentary democracy. Mr Birla made the statement in response to a letter written by Prime Minister Narendra Modi to him. Lok Sabha Speaker said, the Prime Minister's letter expresses the highest ethical values of public service that Mr Modi has upheld throughout his long public life. Mr Birla said, the letter will inspire all elected representatives in Parliament, state legislatures, and local bodies, and will further strengthen the robust ethical foundation of the Indian democracy. In his letter, Mr Modi congratulated MPs for the defeat of the no confidence motion brought against the Lok Sabha Speaker. The Prime Minister said, differences of opinion are natural in a democracy. Diversity of opinion is what makes democracy vibrant. He said however, it is equally true that there is a clear distinction between disagreement and disrespect. It is a matter of concern for all those who believe in democracy and its institutions that political disagreement sometimes appears to turn into disrespect for parliamentary decorum. He added that such moments test the person in the chair. Mr Modi said, the restraint, balance, and impartiality showcased by Mr Birla handled these circumstances is commendable. <><><>

**SAMARTH/AMAN/1715 HRS**